# ఓలా గ్రామం లో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

## పెద్ద ఎత్తున నష్టపోయిన మాకు ప్రభుత్వం ఎమ్మెల్యే ఆర్థికంగా ఆదుకోవాలి..... ఎమ్మెల్యే ముందు కన్నీటి పర్వతమైన బాధిత కుటుంబం ..



ఎమ్మెల్యే రామారావు పటేల్ ముందు కన్నీటి పర్వతమైన బాధ్యత కుటుంబాలు



అగ్ని ప్రమాదానికి గురైన వడ్రంగి కట్టెల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా కుంటాల ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని ఓల గ్రామంలోఅగ్ని ప్రమాదంతో వడ్రంగి దుకాణందగ్ధం కాగా లక్షలాది రూపాయల నష్టం జరగడంతో బాధితులను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పరామర్శించి ఓదార్చారు. ఈ ప్రమాదంలో రాజశేఖర్,రంజిత్, రాకేష్ కు చెందిన వడ్రంగి దుకాణం దగ్ధమైంది. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. ఆయన వెంట కుంటాల మండల నాయకులు రమణారావుతోపాటుపలువురు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో ఖానాపూర్ మండల కేంద్రంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు వెద్మ బొజ్జు పటేల్, పాల్గొన్న అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, తదితరులు.



జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్ పంపిణీ

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 సిబ్బంది వీలైనంత త్వరగా సంఘటన స్థలాలకు చేరుకోవాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**పరిధిలో పెట్రోలింగ్, గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి.**

**సంఘటన స్థలాలలో సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి.**

**నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలను అందించాలి**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 సిబ్బందితో మరియు జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే త్వరగా సంఘటన స్థలాలకు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందనే నమ్మకం జిల్లా ప్రజలకు కలిగేలా విధులను నిర్వర్తించాలని సూచించారు. నీతి నిజాయితీతో విధుల నిర్వర్తించి జిల్లా పోలీసు యంత్రాంగానికి మరింత కీర్తి ప్రతిష్టలను చేకూర్చే విధంగా విధుల నిర్వర్తించాలన్నారు. బ్లూ కోర్ట్ సిబ్బంది తమకు కేటాయించిన పరిధిలో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మండల పరిధిలో నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ సిబ్బంది విధులపై పర్యవేక్షిస్తూ క్రమబద్ధీకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గల డయల్ 100 సిబ్బందిని మూడు కేటగిరీలుగా విభజించి విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా డయల్ హండ్రెడ్ వచ్చే వాటిలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనేవి తెలుసుకొని విభజన ఉంటుందని స్పష్టం చేశారు. హైవేలలో బ్లూకోర్టు విధులు నిర్వహించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పాయింట్ బుక్కులను ఏర్పాటు చేసి వాటిని ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా పాత నేరస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 సిబ్బందికి బందోబస్తులు పిటిషన్ ఎంక్వైరీలు ఉండకుండా ఎస్ హెచ్ ఓ లు తగ చర్యలను చేపట్టాలన్నారు. రాత్రి పదిన్నర తర్వాత అనవసరంగా గుంపులు గుంపులుగా తిరిగే వారిపై ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించి అనుమానస్పదంగా ఉండే వారి వేలిముద్రలను సేకరించాలని సూచించారు. డయల్ 100 కి ఫోన్ చేసే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సిబ్బందికి పక్కాగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు భీమేష్, గుణవంత రావు,పాండే రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చెయ్యాలి

## అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన..



అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు గైని మురళి,


నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ ముధోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ , తదితరులు పాల్గొన్నారు ..వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, సర్కార్ మాట్లాడుతున్నదొకటి చేస్తున్నది మరొకటి. రైతులందరికీ రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేస్తామని మోసం చేయడాన్ని,తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి ఉండాలని రెండు లక్షల పైగా ఉన్న రైతులందరికి కూడా రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంగం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ మేము రెండు లక్షల వరకు రుణమాఫీ చేసాం. ఇక చేయడం కుదరదు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేయడంలో విఫలం అవుతున్న సర్కార్ రైతులకు ఇచ్చిన మాటను దాటివేయడం మోసగించడమే. రైతుల రుణాన్ని మాఫీ చేయకపోతే రైతులు పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు మునుముందు పోరాటాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గోడిసారం సాయన్న, గైని భూమేష్, తరోడ సూరి, సాయిలు, రమేష్, , పాల్గొన్నారు

# సన్న బియం పంపిణీ ప్రారంభించిన నారాయణరావు పటేల్..,.


**పేదలకు అండగా ముందుండేది కాంగ్రెస్ పార్టీ...**

**ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి.....**

**ప్రతి ఒక్కరు కాంగ్రెస్కు అండగా నిలవాలి..... స్థానిక సంస్థల ఎన్నికల్లో మనదే విజయం కావాలి**



సన్న బియ్యం కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్,



నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ, పేద ప్రజలకు సన్నం బియ్యం తినిపించాలన్న లక్ష్యంతో లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ, మరియు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బృహత్తర నిర్ణయం మేరకు ముథోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ భైంసా టౌన్ లో నీ 6 వార్డ్ మరియు 5 వార్డ్ రేషన్ షాప్ లో సన్న బియం పంపిణీ ప్రారంభించారు పేదవారు ఇంతకుముందు దొడ్డు బియ్యాన్ని తినకుండా అమ్మేసేవారు అది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని ప్రారంభించింది కావున ప్రజలారా మేము ఇచ్చిన హామీలలో ఒకటి ఒకటిగా అమలు చేస్తూ మన ముఖ్యమంత్రి గారి నాయకత్వం ముందుకెళ్తుంది కావున రాబోయే రోజుల్లో మూడున్నర సంవత్సరాలు ఉంది కావున అన్ని పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని అలాగే భైంసా టౌన్ లోని మరుగుదొడ్లను రోడ్లను రాబోయే రోజుల్లో కచ్చితంగా అభివృద్ధి చేస్తామని ఇప్పటికే రెండు కోట్ల వరకు ఐదో వార్డ్ ఆరో వార్డు నాలుగో వార్డ్ కి కేటాయించడం జరిగింది ఇంకొన్ని రోజుల్లో కచ్చితంగా పూర్తిగా అభివృద్ధి చేసి వార్డులను పరిశుభ్రతతో పాటు సస్యశ్యామలముగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు మరియు ఇక్కడ ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బిజెపి నాయకులు రామారావు పటేల్, కి ప్రజల తరపునండి నేను కోరేది ఒకటే మీరు కూడా జన్ధన్ ఖాతా తెరవండి 15 లక్షలు రూపాయలు ప్రతి పేద కుటుంబానికి అకౌంట్లో వేస్తానన్నారు ఇప్పుడు కూడా మూడవసారి కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది కావున అతి త్వరలో 15 లక్షల రూపాయలు ప్రతి పేద కుటుంబానికి వేయాలని కోరుకుంటున్నాను మరియు రాబోయే రోజుల్లో కచ్చితంగా మీకు కావాల్సిన అన్ని రకాల అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని ఇక్కడి నాయకులు చందులాల్ గారు శంకర్ చంద్ర గారికి తెలియజేయండి నా వంతు అన్ని రకాలుగా సహాయం చేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్దామని ప్రజలకి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే రామారావు పటేల్, భైంసా తాసిల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ వైస్ చైర్మన్ ఫరుగ్ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డా, శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, శరత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఫోక్సో కేసులో పరారీలో ఉన్న ఉపాధ్యాయుడు అరెస్ట్..

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జ ఏప్రిల్ 1 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ జిపాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు ఉపాధ్యాయుల లో ఒకరిని ముందుగానే అరెస్టు చెయ్యగా ఒకరు పరారీలో ఉండడంతో మంగళవారం పరారి లో గల రెండవ నేరస్తుడు మొహారావు, ను నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు ను అరెస్టు చేసి రిమాండ్ కు తొలగించడం జరిగింది

# విద్యాశాఖ అధికారిణి ప్రణిత కు ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తేదీ 31 3 2025న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ప్రణీత కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం 01.04. 2025 న మంగళవారం KCB గార్డెన్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి , ఆర్డీఓ వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామా రావు , జనగామ జిల్లా విద్యాశాఖాధికారి ఏడి దర్శనం భోజన్న, మాజీ బోద్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు , జిల్లా అధికారులు ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీత డీపీఆర్ఓ తిరుమల, ఐసిడిఎస్ అధికారిని మిల్కా జిల్లాలోని ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో విద్యాశాఖ అధికారిణి ప్రణితను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరి అని గత మూడున్నర సంవత్సరాలుగా విద్యాశాఖలో సేవలందించి అందరి మన్ననలను పొందారని, వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. అనంతరం సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు వారి అనుభవాలను పంచుకున్నారు . శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చాలా గొప్ప విషయం..

తొగుట :అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చాలా గొప్ప విషయం అని మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలం లోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు తెలంగాణ ప్రజా పాలన ప్రభు త్వం సన్న బియ్యం పంపిణీ గొప్ప విషయం అన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి సన్న బియ్యం పంపిణీ చేసి పేదోని కడు పు నింపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్దిదారులు, గ్రామస్థ లు తదితరులు ఉన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్




అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో గల షాప్ నంబర్ 07 ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక చరిత్మాత్మకంగా డబ్బున్నోడే కాదు పేదవాడు కూడా సన్న బియ్యం తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పట్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రహీం ఖాన్, రేషన్ డీలర్ ఏరా సుధీర్, బాలకృష్ణ, ఆడేల్లు, దినేష్, శ్రీనివాస్, హాకీ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో రెండు దుప్పులు మృతి




జైపూర్ :అమృత్ తెలంగాణ: జైపూర్ మండలం గంగిపల్లి–పెగడపల్లి అటవీ సరిహద్దులో పంట పొలం చుట్టూ అమర్చిన విద్యుత్ కంచేత్తో రెండు దుప్పులు మృత్యువాతన పడ్డాయి.. పొలం చుట్టు విద్యుత్ కంచే రెండు దుప్పుల ప్రాణం బలిగొంది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించగా మృతి చెందిన దుప్పుల మాంసంతో కట్టుబడినట్లు మంచిర్యాల అటవీ క్షేత్ర అధికారి రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు నిందితులు పాలమాకుల శ్రీనివాస్ రెడ్డి, గూడ పాపన్న పై కేసు నమోదు చేసి నిందితుల నుండి దుప్పుల మాంసము కొమ్ములు చర్మం స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సారంగాపూర్:అమృత్ తెలంగాణ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు మంగళవారం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దార్ శ్రీదేవితో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 32 రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఈ వినూత్న కవిత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టీఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువగల పోషకాలు విటమిన్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది,మాజీ చైర్మన్లు దశరథ రాజేశ్వర్ , రాజ్ మహమ్మద్,నాయకులు

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గ్యాస్ట్రో వైద్యుడు

- గ్యాస్ట్రో ఓపెనింగ్ ప్రారంభించిన డైరెక్టర్
- అందుబాటులోకి వచ్చిన గ్యాస్ట్రో సేవలు
- రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వినియోగించుకోవాలి - డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ : సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రనాలజీ సేవలను మంగళవారం రోజు రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్, రిమ్స్ ఆస్పత్రి సూపర్డెంట్లు డాక్టర్ అశోక్ డాక్టర్ సత్యనారాయణ ఆర్ ఎం ఓ డాక్టర్ చంపత్ రావు లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు మూడు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొత్తగా మంగళవారం రోజు గ్యాస్ట్రో ఎంట్రనాలోజి సేవలు రీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇప్పటివరకు న్యూరో సర్జరీ యూరాలజీ క్యాన్సర్ పిల్లల సర్జరీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ యవత్ మాల్ నాగపూర్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు పరీక్షలతో పాటు ఆపరేషన్లకు అవసరమయ్యే అన్ని రకాల మిషన్లు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు.

ప్రతి మంగళవారం మరియు గురువారం రోజు గ్యాస్ట్రో కి సంబంధించిన వైద్యులు డాక్టర్ వివేక్ రాథోడ్ మంగళ మరియు గురువారలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.


# రుణం కోసం నిరీక్షణ.. తహసీల్దార్, మీసేవ కేంద్రాల చుట్టూ యువత ప్రదక్షిణలు

ఆదిలాబాద్ కెరమెరి :అమృత్ తెలంగాణ: స్వయం ఉపాధి రుణాల కోసం యువత ఎదురు చూస్తోంది. ఉపాధి లేక.. ఉద్యోగం రాక తీవ్ర నిరుత్సాహంలో ఉన్న యువత రుణాలు వస్తాయన్న ఆశతో ఉంది. ప్రభుత్వం నుంచి ఎంతో కొంత ఆర్థిక సాయం లభిస్తే స్థానికంగా ఉంటూ ఏదో చిన్న వ్యాపారం పెట్టుకుని జీవనం సాగించాలనే ఉద్దేశంతో రుణాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించగా.. వివిధ ధ్రువపత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మీసేవా కేంద్రాల లైన్ కడుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గడువు సమీపిస్తుండటం.. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండటంతో తరచూ సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈనెల 5వ తేదీతో గడువు ముగియనుంది. ప్రభుత్వం దరఖాస్తుల గడువు పెంచాలని కోరుతున్నారు.ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా నిరుద్యోగ యువతకు వివిధ రకాల యూనిట్లు నెలకొల్పేందుకు బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని భావిస్తోంది. వ్యవసాయ సంబంధిత అంశాలైన ఎద్దుల బండ్లు, ఆయిల్ ఇంజిన్, పంప్‌సెట్, ఎయిర్ కంప్రెషర్, పత్తి సేకరణ యంత్రం, పశుపోషణలో గేదెలు, ఆవులు, డెయిరీఫారం, కోడిగుడ్లు, చేపల వ్యాపారం, మేకలు, గొర్రెల పెంపకం, పాల వ్యాపారం, ఫౌల్ట్రీఫారం తదితర వాటితోపాటు సొంత వ్యాపారం కింద ఎయిర్ కూలర్లు, స్టీల్ సామాన్లు, బేకరీ షాపు, తదితర 75 రకాల వ్యాపారాలు ప్రారంభించుకునేందుకు అవకాశం ఉంది. ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలకు ప్రత్యేకంగా రాయితీ అవకాశం కల్పించింది. దీనికి ఎలాంటి నియమ నిబంధనలూ లేవు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుంటున్నారు. రూ.50వేల రుణం తీసుకున్న వారికి వందశాతం రాయితీ, రూ.50 నుంచి రూ.లక్ష తీసుకుంటే 90శాతం, రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు తీసుకుంటే 80శాతం, రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు రుణం తీసుకుంటే 70శాతం రాయితీ అవకాశం కల్పిస్తోంది.

వెల్లువెత్తుతున్న దరఖాస్తులు..!

నిరుద్యోగం పెరుగుతున్న సమయంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాల కోసం యువత తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ తదితర తరగతుల వారికి అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు చేస్తున్నారు. గత ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలు అందించినా కొందరికి మాత్రమే పరిమితం చేయడం.. చాలా తక్కువ యూనిట్లు కేటాయించడంతో పూర్తిస్థాయిలో రుణాలు అందించలేకపో యింది. దీంతో ఏండ్లుగా స్వయం ఉపాధి రుణాల కోసం యువత ఆసక్తిగా ఎదురు చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికి ఈ అవకాశం కల్పించడంతో యువకులు మీసేవ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఆధార్, రేషన్, పాన్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు తీసుకొని ఆయా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

సర్వర్.. సర్టిఫికేట్ల సమస్యలు..



స్వయం ఉపాధి రుణాల కోసం కుల, ఆదాయ ధ్రుపత్రాలు పెట్టాల్సి ఉంది. రేషన్ కార్డుల్లో లబ్దిదారుడి పేరు ఉంటే ఇప్పుడే ఆదాయం(ఇన్‌కం) సర్టిఫికెట్ అవసరం లేకుండానే దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్‌కార్డుల్లో పేర్లు లేని వారు మాత్రం ఆదాయ ధ్రువపత్రం కూడా అందజేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల్లో పేర్లు లేని వారు ఇన్‌కం సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. మరోపక్క మీసేవ కేంద్రాల్లో తరచూ సర్వర్ సమస్యలు ఉత్పన్నమవుతుండటం కారణంగా దరఖాస్తుల ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సమీప మీసేవ కేంద్రాలకు రోజూ వెళ్లాల్సి వస్తోంది. కొందరు సర్వర్ వచ్చే వరకు అక్కడే నిరీక్షిస్తున్నారు. దీంతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులతో తహసీల్దార్ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి.

దరఖాస్తుల గడువు పొడిగించాలి

రాజీవ్ యువ వికాసం కింద రుణం కోసం దరఖా స్తులు చేసేం దుకు కుల, ఆదాయ ధ్రువ పత్రాలు అవస రం ఉంది. వారం రోజుల కిందట దరఖాస్తు చేశాను. కానీ రెవెన్యూ కార్యాలయంలో సర్వర్ సమస్య కారణం గా ఆలస్యం జరుగుతోంది. ఇక్కడ సమస్య తొలగినా ఇన్‌కం సర్టిఫికేట్ ఇంకా జారీ కాలేదు. మీసేవ కేంద్రం లోనూ సర్వర్ సమస్య తలెత్తుతోంది. దీంతో దరఖాస్తు చేసుకోలేకపోతున్నాం. ప్రభుత్వం గడువు పొడిగించాలి.

గోగర్ల అశోక్, కెరమెరి

మరో 12 రోజులు గడువు

ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాల దరఖాస్తుల ప్రక్రియను మార్చి 17న ప్రారంభించిం ది. ఈనెల 14వ తేదీ వరకు చివరి గడువుగా నిర్ణయించింది. కానీ సర్వస్ సమస్యలు, ఇన్‌కం సర్టిఫికెట్లు త్వరగా కాకపోవడం వంటి కారణాలతో అనేక మంది దరఖాస్తులకు ఇంకా దూరంగానే ఉన్నారు. మరో ఐదు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది శాఖాపరమై న విధుల్లో నిమగం కావడంతో వారు అందుబాటు లో ఉండటం లేదని.. సంతకాలు చేయించలేని పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. ప్రభు త్వం మరిన్ని రోజులు గడువు పొడిగించాలని కోరుతున్నారు.

## హెచ్సీయూ భూముల అమ్మకాలు ఆపాలి..



జన్నారం :అమృత్ తెలంగాణ: హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములు అమ్మకాలను ఆపాలని, సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కనికరం అశోక్ మండల నాయకులు అంబటి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల సీపీఐ(ఎం) సిఐటియు నాయకులను హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తుగా జన్నారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలించడం చేతగాక ప్రభుత్వ భూములను అమ్మడం సరికాదన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. హెచ్సీయూ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేసి అమ్మి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని చూస్తే ఊరుకోమన్నారు. వేలం పాటలను రద్దుచేసి భూమిని అమ్మకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో ఓ నాయకుని జన్మదిన వేడుకలు..



కుభీర్ :అమృత్ తెలంగాణ: రైతుల సమస్యల పరిష్కారం కోసం.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల నిధులు మంజూరు చేసి రైతు వేదికలను నిర్మించింది. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిర్మించిన రైతు వేదికలు కొందరు స్వార్థ నాయకులు హిస్టరీలో రైతు వేదికలను వాడుకుంటున్నారు. మండలంలోని పార్డి (బి) గ్రామ రైతు వేదికలో ఓ నాయకుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. జన్మదిన వేడుకలు జరుపుకున్న ఫోటో బయటకు రావడంతో మంగళవారం ఉదయం నుండి సోషల్ మీడియాలో ఈ సంఘటన వైరల్ గా మారింది. రైతు వేదికలు రైతుల కోసమా..? ప్రజా ప్రతినిధుల పుట్టినరోజు వేడుకల కోసమా..? అంటూ సోషల్ మీడియాలో మండలవాసులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసిన వారు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అధికారులకు తెలియకుండానే రైతు వేదికలో పుట్టినరోజు వేడుకలు ఎలా జరుపుకుంటారని బహిరంగంగానే అధికారులపై విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి సంబంధిత నాయకులు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పదవిని అడ్డుపెట్టుకొని నేను చేసిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా ఆ నాయకుడు వ్యవహరించిన తీరుపై మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# సన్న బియ్యం కార్యక్రమానికి హాజరుకాని తహశీల్దార్



ముధోల్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమానికి మంగళవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ ప్రారంబించారు. అయితే ముధోల్ తహశీల్దార్ శ్రీకాంత్ సన్న బియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరు కాకపోవటం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో చాలా మందికి రేషన్ కార్డులు రాలేదని గ్రామస్థులు చెప్పారు. దీంతో ఈ విషయం తహశీల్దార్ కు చెప్పుదామని అనుకుంటే హాజరు కాకపోవటం పై పలువురు మండిపడ్డారు. తహశీల్దార్ హాజరు కాకపోవటం పై తో మండల ఆర్ఐ లు నారాయణ రావు పటేల్, సరస్వతి హాజరు అయ్యారు. దీంతో అర్హులైన తమకు రేషన్ కార్డులు రాలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆర్ఐ చే విచారణ జరిపి అర్హులకు రేషన్ కార్డులు వచ్చేటట్లు చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించారు. తహశీల్దార్ కార్యక్రమంకు ఎందుకు రాలేదని ఆర్ఐ ని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వ్యక్తిగత పనులు ఉండటం వల్ల తహశీల్దార్ రాలేకపోయారని ఆర్ఐ చెప్పారు. ఆయా మండలంలో సన్న బియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమంకు తహశీల్దార్ లు హాజరు అయినప్పటికి ప్రభుత్వ కార్యక్రమం కు ముధోల్ తహశీల్దార్ హాజరు కాకపోవటం పై విమర్శలకు దారితీసింది.

## ఆళ్ళపల్లి రోడ్డు ఆక్రమణ వాస్తవం

ఆళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ఆళ్ళపల్లిలో బస్టాండ్ సెంటర్ వద్ద ప్రధాన కూడలిలో పీఆర్ సీసీ రోడ్డునుఓ వ్యక్తి ఆక్రమించడం వాస్తవమని, సదరు వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఈ నెల 3వ తేదీన మండల కేంద్రంలోని అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్ళపల్లి మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామ నర్సయ్య మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఉన్న పీఆర్ రెండు సీసీ రోడ్లలో ఒకదాన్ని పగులగొట్టి, ఆక్రమించడం సరికాదన్నారు.

## సన్న బియ్యం కార్యక్రమానికి హాజరుకాని తహశీల్దార్

ముధోల్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమానికి మంగళవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ ప్రారంబించారు. అయితే ముధోల్ తహశీల్దార్ శ్రీకాంత్ సన్న బియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరు కాకపోవటం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో చాలా మందికి రేషన్ కార్డులు రాలేదని గ్రామస్థులు చెప్పారు. దీంతో ఈ విషయం తహశీల్దార్ కు చెప్పుదామని అనుకుంటే హాజరు కాకపోవటం పై పలువురు మండిపడ్డారు. తహశీల్దార్ హాజరు



కాకపోవటం పై తో మండల ఆర్ఐ లు నారాయణ రావు పటేల్, సరస్వతి హాజరు అయ్యారు. దీంతో అర్హులైన తమకు రేషన్ కార్డులు రాలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆర్ఐ చే విచారణ జరిపి అర్హులకు రేషన్ కార్డులు వచ్చేటట్లు చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించారు. తహశీల్దార్ కార్యక్రమంకు ఎందుకు రాలేదని ఆర్ఐ ని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వ్యక్తిగత పనులు ఉండటం వల్ల తహశీల్దార్ రాలేకపోయారని ఆర్ఐ చెప్పారు. ఆయా మండలంలో సన్న బియ్యం ప్రారంభోత్సవం కార్యక్రమంకు తహశీల్దార్ లు హాజరు అయినప్పటికి ప్రభుత్వ కార్యక్రమం కు ముధోల్ తహశీల్దార్ హాజరు కాకపోవటం పై విమర్శలకు దారితీసింది.

# విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రామ్





అమృత్ తెలంగాణ: చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నారాకోడూరులోని సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో ప్లాంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, బుక్స్, టవాళ్లు, ఇతర విద్యాసామాగ్రిని అందజేసామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సామాజిక బాధ్యతలు పెంచే ముఖ్యమైన పాత్రను పోషిస్తుందన్నారు. అంతేకాకుండా దేశంలో యువతకు సేవా కార్యాలయాలపై అవగాహన కలిగేలా, సామాజిక చైతన్యం పెంచే మార్గంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం



అమృత్ తెలంగాణ: గుంటూరు – ఏపీ స్టేట్ బ్యూరో : ది.01.04.2025 న గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులను షేక్ అబ్దుల్ సలామ్, ప్రిన్సిపాల్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ డ్రైవింగ్ స్కూల్ లో 25 సంవత్సరముల అనుభవం కలిగిన ఎస్ ది ఐ లచే నాణ్యమైన శిక్షణను అందిస్తున్నారు, శిక్షణ పొందే అభ్యర్థులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, శిక్షణ ఇచ్చే వారు చెప్పే ఇంధనం పొదుపు చేయు డ్రైవింగ్ అలవాట్లను అలవర్చుకొని తదనుగుణంగా ఇంధనం పొదుపు చేసి అధికారుల ప్రశంసలు పొందగలరని సూచించారు. డ్రైవింగ్ తరగతులకు ప్రతిరోజు హాజరై, డ్రైవింగ్ చేసే సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ ప్రమాద రహిత డ్రైవింగ్ చేయాలని సూచనచేసినారు. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు ప్రిన్సిపల్ యస్.కె.అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పొందడం హర్షించతగిన విషయముగా తెలిపారు. ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్ల గురించి, రోడ్ల పైన ఉండే రోడ్డు సిగ్నల్ సూచీకల మార్క్ ల గురించి, రోడ్లకు సంబంధించిన సిగ్నల్ బోర్డుల ప్రాధాన్యత గురించి వివరించినారు. ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ ఎటువంటి ప్రమాదములు జరగకుండా చూసుకోవలసినదిగా పలు సూచనలు చేసినారు మరియు ఘాట్ రోడ్డునందు కూడా ఎటువంటి భయం లేకుండా నడుపుటకు శిక్షణ ఇచ్చుచున్నట్లుగా తెలియజేసియున్నారు. హెవీ డ్రైవింగ్ శిక్షణ పొందిన డ్రైవర్లకు ఉపాధి అవకాశములు కలుగుచున్నవని, సదరు డ్రైవర్లు 108 వాహనములలో, ఏ.పి.యస్.ఆర్.టి.సి. లో ఆన్ కాల్ డ్రైవర్ లుగా, హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేయుచు కుటుంబ పోషణ చేసుకొనుటకు అవకాశములు ఉన్నవని తెలిపారు. 20 వ బ్యాచ్ కు ప్రవేశములు పొందగోరు డ్రైవర్లు ఈ నెంబర్ 8897371003, 6281104921 లను సంప్రదించగలరు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

## వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి

## నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

## సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మెన్ లు



అమలాపురం అమృత్ తెలంగాణ: సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు. సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని, రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు. జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్ పంపిణీ - దుర్గిలో జిల్లా కలెక్టర్ పర్యటన



పల్నాడు జిల్లా అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దుర్గి మండలంలో పర్యటించి స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మండల రెవెన్యూ అధికారి ఫణి కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.




# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com